https://vijayamdaily.com

# విజయం


పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం / మార్చి 28 / 2023

https://vijayamdaily.com




# పతనం అంచున భారత పార్లమెంటరీ వ్యవస్థ

## ప్రగల్భాలు తప్ప ప్రజాస్వామ్య విలువలు ఏవి..?



- ఆర్థిక నేరగాళ్ల కు లేని శిక్షలు,ఆక్రందనలు వినేవారికా..!
- ప్రశ్నించే వారిపై ఉక్కుపాదమా..!
- జిల్లా నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మహమ్మద్ జావిద్‌లు
- జిల్లా కాంగ్రెస్ కార్యాలయం మైదానంలో సత్యాగ్రహ దీక్ష





(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
భారతదేశం యొక్క ఔన్నత్యం ఈ దేశ పార్లమెంటరీ వ్యవస్థ పై ఆధారపడి ఉందని, న్యాయమైన,పారదర్శకమైన న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి పునాద పార్లమెంటరీ వ్యవస్థ అని, అలాంటి పార్లమెంటరీ వ్యవస్థ పతనం దిశగా అడుగులు వేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మ నగరకమిటీ అధ్యక్షుడు మహ్మద్ జావిద్ ఆరోపించారు. రాహుల్ గాంధీపై పార్లమెంట్ లో ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సత్యాగ్రహ దీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశ ప్రజాస్వామ్యం వైవిధ్యమైనదని, ప్రతిపక్ష పార్టీల పాత్ర పార్లమెంటరీ

2లో..



# టీఎస్ ఆర్టీసితో మెరుగైన, సురక్షితమైన ప్రయాణం..

- ఇక మరింత విలాసవంతం..
- రాష్ట్రంలో తొలిసారిగా వాడకంలోకి తెచ్చిన టీఎస్ఆర్టీసీ
- ఏసీ స్లీపర్ బస్సులకు 'లహరి-అమ్మఒడి అనుభూతి'గా నామకరణం.
- ఎల్బీనగర్‌లో ఏసీ స్లీపర్ బస్సులు లాంఛనంగా ప్రారంభించిన మంత్రి పువ్వాడ..

(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)
మెరుగైన ప్రజా రవాణా కోసం అధునాతన బస్సులను టీఎస్ ఆర్టీసి ప్రవేశపెట్టిందని, ఆర్టీసి ప్రయాణం సురక్షితం, దూర ప్రాంతాలకు ఇక మరింత విలాసవంతంగా ఉంటుం దని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

2లో..

# పొంగులేటి ఖబర్దార్!

2లో..

- నీ ప్రవర్తన మార్చుకోకపోతే నాలుక కోసేస్తాం.....
- వామపక్ష గడ్డ లో మతోన్మాదుల ఆటలు సాగనివ్వం
- ఎంపీగా ఉన్నప్పుడు జిల్లా ప్రజలకు,నిరుద్యోగులకు ఏం చేశావ్?
- మాజీ ఎంపి పొంగులేటి కి తెలంగాణ ఉద్యమకారుల హెచ్చరిక



# పొంగులేటి మాటే మా బాట..!



- శీనన్న వెంటే మా పయనం
- ఉప్పలచెలకకు చెందిన 400 కుటుంబాలు పొంగులేటి గూటికి
- వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు భారీ షాక్

(ఖమ్మం ప్రతినిధి/కొణిజర్ల-విజయం న్యూస్):
వైరా నియోజకవర్గంలో అధికార పార్టీ బీఆర్ఎస్, ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్లకు భారీ షాక్ తగిలింది. నియోజకవర్గంలోని కొణిజర్ల మండలం ఉప్పలచెలకకు చెందిన సుమారు 400కుటుంబాలకు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్, ఇతర పార్టీల కార్యకర్తలకు పొంగులేటి గూటికి చేరారు. కొణిజర్ల మండల పర్యటనలో భాగంగా ఎంపీపీ గోసు మధు, చల్లగుండ్ల సురేష్, రాయల పుల్లయ్యల

4లో..

# గడప గడపకు మాజీమంత్రి సంభాని..



- కాంగ్రెస్ పార్టీని గెలిపించండి
- అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం
- 25వరోజు సత్తుపల్లి నియోజకవర్గంలో జోరుగా కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్ర

**(కల్లూరు/సత్తుపల్లి-విజయం న్యూస్)**

సత్తుపల్లి నియోజకవర్గంలో 25వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా సోమవారం సాయంత్రం సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలోని ముగ్గు వెంకటాపురం, పేరువంచ, కప్పలబందం గ్రామాలలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రధాత ఏఐసిసి సభ్యులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఇంటి ఇంటికి తిరుగుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపి రాహుల్ గాంధీ సందేశాన్ని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్ ని పంచుతూ 9 ఏళ్ల దొరల పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు రాలేదని, కరెంట్ బిల్లులు మోత మోగుతుందని, గ్యాస్ సిలిండర్ ధర ఆకాశానంటిందని , నిత్యావసర సరుకులు అందడం లేదని, పంటకు గిట్టుబాటు ధర రాలేదని, రుణమాఫీ జరుగలేదని ప్రజలు తమ గోడును తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా హస్తానికి 5వేళ్లు –అధికారంలోకి రాగానే ప్రజలకు 5మేళ్లు.. హామీ గురించి తెలియజేస్తూ... ఏకకాలంలో రైతు రుణమాఫీ 2 లక్షలు, ఆడబిడ్డలకు రూ. 500కి గ్యాస్ సిలిండర్.. ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల సాయం.. ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పెన్షన్ 5000... మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు.



### రాహుల్ గాంధీపై అనర్హత వేటు దుర్మార్గం

రాహుల్ గాంధీ పై అనర్హత వేటు బీజేపీ నియంతృత్వానికి, అణచివేతకు నిదర్శనమని పరువునష్టం కేసులో వేసిన శిక్షకే అనర్హత వేటు వేస్తే క్రిమినల్ కేసులలో శిక్షలు పడ్డ బీజేపీ ఎంపీలు ఉన్నారని, వారి సంగతి ఏమిటని మండిపడ్డారు. వారిపై ఇప్పటిదాకా ఎందుకు అనర్హత వేటు వేయలేదని విమర్శించారు. ప్రతిపక్షాలను అణిచివేయడమే లక్ష్యంగా బీజేపీ పాలన సాగుతున్నదని మండిపడ్డారు. దేశాన్ని దోచుకునే దొంగల కోసమే బీజేపీ పని చేస్తుందని తెలిపారు. ?? బిఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీ డిపార్టమెంట్ కన్వీనర్ కొండూరు కిరణ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కీసర శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, కల్లేపల్లి రమేష్,పోతురాజు నరేంద్ర, దారా రంగా, తోట జనార్ధన్, బైరెడ్డి లక్ష్మారెడ్డి, తిరుమలశెట్టి రాఘవరావు, పిట్ల విశ్వనాధం, %ాఆ% సెల్ లింగపోగు కృష్ణ, చుక్కా, రాయల కోటేశ్వరరావు, కువ్వారపు ముసలయ్య, మల్లాది రాంబాబు, మల్లాది కృష్ణ, రాయల పందు, కల్లేపల్లి కృష్ణ, కువ్వారపు శ్రీను పాల్గొన్నారు.




# ఏసీబీకి చిక్కిన కోర్ట్ కానిస్టేబుల్

**అశ్వాపురం మార్చి 27 (విజయం న్యూస్)**

అశ్వాపురం పోలీసు స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న భూక్య రాంబాబు లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కాడు. కొత్తగూడెం బస్టాండ్ లో జంపన్న అనే యువకుడి నుండి రూ 10 వేలు లంచం తీసుకుంటూ రాంబాబు సోమవారం ఎసిబి అధికారులు పట్టుబడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. అశ్వాపురం మండలం ఎలుకలగూడెం గ్రామానికి చెందిన జంపన్న, చంటి లపై ఐపిసి 384, 306 సెక్షన్ల కింద అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో 2020లో కేసు నమోదు అయ్యింది. కొత్తగూడెం సెషన్స్ కోర్టులో ఈ కేసు ప్రస్తుతం ట్రైల్స్ నడుస్తున్నాయి. అయితే జంపన్న ఇటీవల జరిగిన కానిస్టేబుల్ పోస్టుకు జరిగిన రాత పరీక్షలో అర్హత సాధించడంతో కేసును అనుకూలంగా మలుచుతానని, అందుకు బదులుగా బాధితుల నుండి రూ 15 వేలు డిమాండ్ చేసినట్లు తెలుస్తుంది. బాధితుడు జంపన్న గత 20 రోజుల క్రితం ఎసిబి అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కొత్తగూడెం బస్టాండ్ లో బాధితుడు జంపన్న నుండి కానిస్టేబుల్ రాంబాబు రూ 10 వేలు లంచం తీసుకుంటుండగా డిఎస్పి ఎస్ సత్యనారాయణ అతని బృందం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని ఘటనా స్థలంలో నిర్వహించిన కెమికల్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో కానిస్టేబుల్ రాంబాబు లంచం తీసుకున్నట్లు నిర్ధారణ అయినట్లు డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు అవినీతికి పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు తమకు సహకరించాలన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసేందుకు 1064 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని, సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఎసిబి దాడిలో సిఐ బాలకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# నినాదాలతో ప్రతిధ్వనించిన పార్లమెంట్

**నల్ల దుస్తులతో పెద్ద ఎత్తున నిరసన వెల్లువ**
**స్పీకర్ వెల్ లోకి దూసుకెళ్లి కేంద్రాన్ని ఎండగట్టిన ఎంపీలు**
**కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిపై భగ్గుమన్న బీఆర్ఎస్**
**విజయ్ చౌక్ వరకు నిరసన ర్యాలీ**
**గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి, ప్లకార్డులు, నినాదాలతో హోరెత్తించిన బీఆర్ఎస్ ఎంపీలు**
**కేంద్రంపై నామ నాగేశ్వరరావు మండిపాటు**

**న్యూఢిల్లీ/ఖమ్మంప్రతినిధి, మార్చి 27(విజయంన్యూస్) :** బీఆర్ఎస్, విపక్ష, ప్రతిపక్ష సభ్యులంతా సమైక్యంగా భారీ ఎత్తున ఆందోళనకు దిగడంతో సోమవారం పార్లమెంట్ ప్రతిధ్వనించింది. అదానీ అంశంపై సభ్యులు భగ్గుమనడంతో పార్లమెంట్ లో ప్రతిష్టంభన ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగడుతూ బీఆర్ఎస్ , విపక్ష, ప్రతిపక్ష సభ్యులు నల్ల దుస్తులు వేసుకొని ఇచ్చిన నినాదాలతో పార్లమెంట్ లోని ఉభసభలు దద్దరిల్లాయి. సభలు ప్రారంభం కాగానే సభ్యులంతా ప్లకార్డులు చేతబట్టుకొని కేంద్రానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినదించారు. ఒక దశలో సభ్యులంతా స్పీకర్ వెల్ లోకి దూసుకెళ్లి, ఆందోళనకు దిగడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. రాహుల్ గాంధీ పై అనర్హత వేటు అంశం తో పాటు అదానీ అంశంపై ఉభయ సభలు అట్టుడికాయి. దీంతో లోక్ సభను సాయంత్రం 4 గంటలకు, రాజ్యసభ ను మధ్యాహ్నం%శీ% 2 గంటలకు వాయిదా వేశారు. తర్వాత బీఆర్ఎస్ తో సహా విపక్ష సభ్యులంతా నిరసన వ్యక్తం చేస్తూ విజయ్ చౌక్ వద్ద కు ర్యాలీగా వెళ్లారు. అనంతరం అంతా గాంధీ విగ్రహం వద్దకుచేరుకొని చేరుకొని ,కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి ని నిరసిస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాల మాదిరిగానే ప్రజలంతా ఏకమై కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ సంపదను ఒక వ్యక్తి అందినకాడికి దోపిడీ చేశాడని హిండెన్ బర్గ్ రిపోర్ట్ ఇచ్చిందని, దానిపై జేపీసీ వేస్తే చాలా విషయాలు బయటకు వస్తాయని భయపడి కేంద్రం వెనక్కిపోతుందని పేర్కొన్నారు. జేపీసీ కావాలని డిమాండ్




చేయడంతో పాటు ఒక కేసును పరిగణలోకి తీసుకుని రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని నామ మండిపడ్డారు. ఒక వైపు నిరుద్యోగులు, రైతులు, ప్రజలు పెరిగిన ధరలు, మోయలేని భారాలతో, సమస్యలతో అల్లడిపోతుంటే అవేవి పట్టించుకోకుండా వాటిని పక్కదారి పట్టించేందుకు కేంద్రం ఈ తతంగమంతా చేస్తుందని దుయ్యబట్టారు. ఏది ఏమైనా ప్రజాస్వామ్యం పట్ల కేంద్రానికి నిబద్ధత లేదని, ఉంటే దర్యాప్తు సంస్థల చేత ప్రతిపక్షాలపై దాడులు చేయించదని అన్నారు. ఈ ఆందోళన లో బీఆర్ఎస్ పార్లమెంటరీ నాయకులు కే. కేశవరావు, పార్టీ ఎంపీలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో పోసిన పక్షోత్సవాలు

**తిరుమలాయపాలెం,మార్చ్ 27 (విజయం న్యూస్)**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో పోసిన పక్షం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాలింతలకు తల్లులకు కిశోర బాలికలకు పోషక విలువలతో కూడుకున్న చిరుధాన్యాల గురించి ఆహార పదార్థాలు తయారు చేసి పెట్టాలని వివరించడం జరిగినది గర్భిణీలో రక్తహీనత గురించి విభజన జరిగింది ఈ చిరుధాన్యాల వల్ల రక్తాన్ని పెంచుకోవచ్చని ఏసిడిపిఓ ఉషారాణి, బక్కమ్మ, గ్రామపంచాయతీ సెక్రటరీ అఖిల్ రెడ్డి, గ్రామ పెద్దలు అంగన్వాడి టీచర్ ఉప్పలమ్మ, ఆశ కార్యకర్త అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436

# పతనం అంచున భారత పార్లమెంటరీ వ్యవస్థ

**మొదటి పేజీ తరువాయి..**

ప్రజాస్వామ్యానికి ఊపిరి లాంటిదన్నారు.ఈ దేశ స్వాతంత్ర్యనాంతరం 'పాలకులు' ముక్కలు చెక్కలు కాకుండా వైవిధ్యమైన భారతదేశాన్ని కలిపి ఉంచగలిగేలా చేసింది ఈ దేశ పాలకుల దీర్ఘ దృష్టి ఆలోచనలు. 2014 కంటే ముందు భారతదేశంలో స్వేచ్ఛాయుత పత్రికలు, ఉల్లాసంగా చట్టసభలు,పౌర సమాజ సంస్థలు, కార్మిక సంఘాల విస్తరణయే అభివృద్ధి గా భారతీయులు చూశారు.అలాంటి భారతదేశ ప్రజాస్వామ్యం నేడు మోదీ పాలనలో ప్రమాదంలో పడింది.లాక్ డౌన్ కాలంలో వలస కార్మికులు ప్రయాణం చేసిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఇంచెత్తు ఔదార్యం చూపకుండా వారి పట్ల వివక్ష చూపింది.వ్యవసాయ సంక్షోభం,పెరుగుతున్న నిరుద్యోగం,దాని సంకీర్ణ భాగస్వాములను నిర్వహించలేకపోవడం,పెద్ద నోట్ల రద్దు,ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యం,గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్(జి.ఎస్.టి) యొక్క తొందరపాటు,పేలవమైన అమలు,ప్రబలంగా ఉన్న మతపరమైన సమ్మెలు వంటి అనేక సమస్యలతో కేంద్రం సతమవుతుంది.ఈ దేశ ప్రజల సంపదను తన అనసూయులకు కట్ట బెడుతున్న తీరును హిండెన్ బర్గ్ నివేదిక 'ఆర్థిక దోపిడీని' బట్ట బయలు చేసి భారతదేశం ముందు దోషిగా నిలబెట్టింది.అన్ని రాష్ట్రాలలో తమ పార్టీ ప్రాబల్యం కోసం అక్కడి ప్రభుత్వాలను కూలదోసి అస్థిర పాలనకు పాల్పడ్డారు.ఈ వికృతమైన చర్యలను మదర్ ఆఫ్ డెమోక్రసీ అని మోదీ ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ దేశం ఎన్నడూ చూడనంత దారుణమైన మత అల్లర్లకు అధ్యక్షత వహించారని, దోషులను ప్రాసిక్యూట్ చేయడంలో విఫలమైనందుకు సుప్రీంకోర్టు ఆయనను పదే పదే తప్పుపట్టిందన్నారు. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి గోద్రా, గోధ్రా అనంతర సంఘటనలను"అనాగరికం అమానవీయం"గా అభివర్ణించారు.ఏప్రిల్ 2002లో పనాజీలో జరిగిన బిజెపి కార్యవర్గ సమావేశంలో వాజ్‌పేయి తన రాజ ధర్మానికి కట్టుబడి ఉండమని మోడీకి పిలుపునిచ్చారు. ఇదే సందరర్భంలో ఒక పాలకుడు మతం,లేదా కులం ఆధారంగా తన ప్రజల మధ్య వివక్ష చూపకూడదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి పదవికి మోదీ రాజీనామా చేయాలన్నారు.తన స్వంత పార్టీలో మోదీ నాయకత్వం పైన సరియైన మంచి ధృఫకథం లేదనే చెప్పాలి. ఈ దేశంలో మానవ హక్కుల హననం,మత విద్వేషాలు,ఆదివాసీ,దళిత, మైనారిటీ, మహిళపై దాడులు, పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు, వాక్ స్వాతంత్రం పై దాడి, రాష్ట్రాల హక్కుల ను హరించి వేయడం,గవర్నర్ ల జోక్యం వంటి అంశాలు మదర్ ఆఫ్ డెమోక్రసీ కి నిదర్శనాలా..! బలమైన ప్రజాస్వామ్యం కోసం తాము నిలబడతామని ప్రశ్నించే వారిపై మోదీ ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోంది.ప్రశ్నించలేని అధికారానికి బలమైన కేంద్ర ప్రభుత్వానికి మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.మోదీతో విభేదించే మరియు విమర్శించే వారిని శిక్షించడం సరైనది భావిస్తున్నది కనుకనే రాహుల్ పై ఆ చర్యను తీసుకుంది.తను కలలు గన్న భారతదేశం కోసం అన్ని రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారు.కావున ప్రమాదం అంచున ఉన్న భారతదేశాన్ని, పార్లమెంటరీ వ్యవస్థ ను కాపాడాలంటే అన్ని విపక్షాలు, ప్రజాసంఘాలు, పౌరసమాజం, మహిళలు, విద్యార్థులు అన్ని రంగాల నిపుణులు ముక్త కంఠంతో ఒక్కటై మోదీ ఫాసిస్టు పాలన ను వ్యతిరేకించవలసిందిగా కోరుతున్నాం యావత్ భారతదేశ ప్రజలు తెలుసుకునేందుకు ఈ దేశ ప్రజల ఆర్తనాదాలను,ఆక్రందనలను తెలుసుకునేందుకు భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేశారు.ఈ యాత్ర రాహుల్ గాంధీ ని భారతీయ హదయాలలో గూడు కట్టుకునేటట్లు చేసింది.అది అధికార బిజెపి ప్రభుత్వానికి కంఠగింపుగా మారింది.దీనితో ఆ కుటుంబం పై హెరాల్డ్ కేసు విషయంలో,ఇ.డి తదితర సంస్థల ద్వారా బెదిరింపు చర్యలకు పాల్పడుతూ వస్తుంది.రాజ్యాంగ వ్యవస్థ ల విధ్వంసం జరుగుతుంది.ఆర్థిక నేరగాళ్లకు దేశ సంపద చెందుతుందని ప్రజా ఆవేదనతో నీరవ్ మోదీ, లలిత్ మోదీ,అమి మోదీ బ్యాంకు లను కొల్లగొట్టి దేశం విడిచి వెళ్లపోయిన సందర్భంలో 2019 ఎన్నికల ప్రచారంలో "దేశంలో దొంగలందరికి మోదీ అనే పేరు ఎంధుకు ఉంటుంది..? అని రాహుల్ గాంధీ అన్నారు.ఈ వ్యాఖ్యలపై పూర్ణేష్ మోడీ పరువునష్టం దావా వేశారు.అందుకు అంగీకరించిన సూరత్ కోర్టు మోదీ అనే ఇంటి పేరుతో అందరిని అవమానించారని పేర్కొని మార్చి 23 ,2023 న తీర్పు ప్రకటిస్తూ రెండు సంవత్సరాల జైలు శిక్ష ఖరారు చేసింది. అంతటితో ఆగకుండా నేరారోపణ రుజువైందని సాకుగా చూపి రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యుడిగా అనర్హుడని లోక్ సభ సెక్రటరీ జనరల్ పేరు మీద కార్యాలయం నుండి సర్క్యులర్ పంపారు.ఇది భారత ప్రజాస్వామ్యం లో చీకటి రోజు.భారతదేశం లో పాలనా భాధ్యతలు చేపట్టిన ఏ పాలకులు ఇంత దారుణంగా వ్యవహరించలేదు.తనకు రుచించని పార్టీలను,వ్యక్తులను అనర్హత వేటు చేసి తన పంధాని నెరవేర్చుకుంటున్నారు.ఇ.డి,సి.బి.ఐ లాంటి సంస్థల ద్వారా తన దారిలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్ రెడ్డి, కార్పొరేటర్ లు మలిదు వెంకటేశ్వర్లు, లకావాత్ సైదులు, పాలేరు నియోజకవర్గ పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,నగర బీసి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, సేవాదల్ నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్, మైనారిటీ సెల్ నగర అధ్యక్షుడు అబ్బాస్ బేగ్,డివిజన్ అధ్యక్షులు దేవత్ శంకర్ నాయక్, బండి నాగేశ్వరరావు, గడ్డం వెంకటయ్య, కళాంగి కనకరాజు, గడ్డికొప్పుల ఆనందరావు, గోపి, వీరయ్య గౌడ్, మామిడాల పుల్లయ్య, కన్నెబోయిన గోపి, షేక్ రంజాన్, గంద్ర బాబు, రఘునాథ పాలెం మండల ముఖ్య నాయకులు భూక్యా బాలాజీ, తావుర్య నాయక్, ఆలస్యం సూరయ్య, కృష్ణప్రసాద్, బిక్షం, కళ్యాణ్ తది తరులు పాల్గొన్నారు..

# పొంగులేటి ఖబర్దార్..!

(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

బిఆర్ఎస్ ,కేసీఆర్ పై అవాకులు ,చవాకులు పేలుతే నాలుక కోసేస్తామని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారులు హెచ్చరించారు. ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ మాట్లాడుతూ , ఖమ్మం జిల్లా ప్రగతిశీల బావాలు కలిగిన వామపక్షాల గడ్డలో మతోన్మాద బిజెపి బలపడేందుకు దోహదం చేయటం సరైనది కాదని అన్నారు.ఎటువంటి శ్రమ లేకుండా అధికార పార్టీలతో కుమ్మక్కై వేల కోట్ల రూపాయలు సంపాదించి ఖమ్మం జిల్లాలో క్రోనీక్యాప్టలిస్ట్ అవతారం ఎత్తరాని అన్నారు.శ్రీనివాస్ రెడ్డి వ్యాపారాలకు అడ్డొచ్చిన చిన్న చిన్న వ్యాపారస్తులను చంపుతానని బెదిరిస్తూన్నారని ఆరోపించారు. ఖమ్మం జిల్లా ప్రజా, నిరుద్యోగ సమస్యలపై ఏనాడు సీఎం కేసీఆర్ తో చర్చించలేదని కేవలం తన కాంట్రాక్ట్ ల పనులు ,బిల్లుల కోసం మాత్రమే చర్చించారని ఆరోపించారు.శ్రీనివాస్ రెడ్డి కాంట్రాక్టు బుద్ధి పోనిచ్చుకోలేదని బిఆర్ఎస్ కు దూరంగా ఉంటూ ఏ పార్టీలో చేరాలో బేరం కుదరలేదని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ వేరే పార్టీ లతో రాజకీయ వ్యాపారం చేసే నువ్వా కేసీఆర్ గారిపై, మా పార్టీ పై విమర్శలు చేసేది అని నిలదీశారు.తన వక్రబుద్ధిని తన తల్లిని, సతీమణి నీ అడిగితే శ్రీనన్న ను చెప్పుతో కొడతారని వ్యాఖ్యానించారు. 2018 ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ లోనే ఉండి వేరే పార్టీలు గెలుపు కోసం కృషి చేసి పార్టీకి ద్రోహం చేశారన్నారు. అతనికి అడ్డొచ్చిన చిన్న చిన్న కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారు.. ఇకనైనా తమ నాయకులపై చేస్తున్న ఆరోపణలు మానుకోకపోతే నాలుక చీరేస్తామని అన్నారు . ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు డోకుపర్తి సుబ్బారావు, లింగనబోయిన సతీష్, పగడాల నరేందర్, మండదపు శంకర్రావు, మంచికంటి నరేష్, నందిగామ రాజ్ కుమార్,కోడిరెక్క ఉమాశంకర్ ,చల్లపల్లి అజయ్ చారి, ఎండీ. అసిఫ్,ఎస్కే. బురాన్, ఈదుల రాజేష్, అలవాల నాగేశ్వరరావు, నెమలికొండ వంశీ తదితరులు పాల్గొన్నారు.



# టీఎస్ ఆర్టీసితో మెరుగైన, సురక్షితమైన ప్రయాణం..

**మొదటి పేజీ తరువాయి..**




హైదరాబాద్ ఎల్బీ నగర్‌లోని విజయవాడ మార్గంలో సోమవారం ఏసీ స్లీపర్ బస్సులను మంత్రి పువ్వాడ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. కొత్త బస్సుల కొనుగోలుతో ప్రయాణీకులకు మరిన్ని సేవలు అందుతాయని, టి.ఎస్.ఆర్.టి.సి కొత్త బస్సుల కొనుగోలు నిమిత్తం టెండర్ల ద్వారా ఛాసిస్ మరియు పూర్తిగా నిర్మిత బస్సుల సరఫరా కోసం అశోక్ లేలాండ్ మరియు టాటా మోటార్స్ కంపెనీలకు ఆర్డర్స్ ఇవ్వడమైనదన్నారు. ఇందులో 630 సూపర్ లగ్జరీ, 130 డీలక్స్ మరియు 16 ఏసీ స్లీపర్ బస్సులతో కలిపి మొత్తం 776 బస్సుల కొనుగోలుకై ప్రణాళిక రూపొందించడమైనదని, ఏసీ స్లీపర్ కోచ్‌ల కొనుగోలు కొసం అశోక్ లేలాండ్ కంపెనీకి ఆర్డర్ ఇవ్వడం జరిగింది. దీనిలో ఛాసిస్ అశోక్ లేలాండ్ నుంచి మరియు బస్ బాడీ అశోక్ లేలాండ్ అధీకృత బస్ బాడీ ఫ్యాబ్రికేటర్ శ్రీ దామోదర్ కోచ్ అండ్ క్రాఫ్ట్ ద్వారా నిర్మించబడిందన్నారు. సంస్థ మొత్తం 9164(ఆర్టీసీ-6362, అద్దె బస్సులు-2802) బస్సులతో 8554 షెడ్యూల్‌లను నిర్వహిస్తూ, 33 లక్షల కిలోమీటర్ల వరకు తిప్పుతూ, రోజుకు సుమారు 45 లక్షల మంది ప్రయాణికులను తమ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరవేయడం జరుగుతోందని స్పష్టం చేశారు. 130డీలక్స్ బస్సుల సేకరణకై ఎం/ఎస్ అశోక్ లేలాండ్, ఎంఎస్ టాటా మోటార్స్ లిమిటెడ్ కు ఆర్డర్ ఇవ్వడం జరిగిందని, ఈ బస్సుల బాడీ కోసం సంస్థకు చెందిన బి.బి.యు, మియాపూర్ (బస్ బాడీ యూనిట్)కు అప్పగించడమైనదన్నారు. పూర్తిగా నిర్మించిన 16 ఏసీ స్లీపర్ కోచ్ బస్సుల కొనుగోలు కోసం ఎంఎస్ అశోక్ లేలాండ్‌కు ఆర్డర్ ఇవ్వడం జరిగిందని, 16 ఏసీ స్లీపర్ కోచ్‌లలో, ప్రస్తుతం 10 కొత్త ఏసీ స్లీపర్ కోచ్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ ఏసీ కోచ్ బస్సుల్ని ఎల్.బి.నగర్ నుంచి ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం హైటెక్ హంగులతో తొలిసారిగా ఏసీ స్లీపర్ బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) అందుబాటులోకి తెచ్చిందని, మారుతున్న జీవన ప్రమాణాలను అనుగుణంగా ప్రజా రవాణాలో మెరుగైన సేవలు, వసతులతో కూడిన ప్రయాణం ను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ప్రైవేట్ బస్సులకు ధీటుగా రూపొందించిన ఈ బస్సులు నేటి నుండి ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని, కర్ణాటకలోని బెంగళూరు, హుబ్లీ, ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, తిరుపతి, తమిళనాడులోని చెన్నై మార్గాల్లో ఈ 16 కొత్త ఏసీ స్లీపర్ బస్సులను సంస్థ నడుపుతుంది అని అన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి మరింతగా చేరువ అయ్యేందుకు అత్యాధునిక హంగులతో కొత్త ఏసీ స్లీపర్ బస్సులను అందుబాటులోకి తెచ్చామని అన్నారు.

## నామ కృషితో పత్తి వ్యాపారుల సమస్యలకు పరిష్కారం

### జీఎస్టీ చైర్మన్‌తో ఎంపీ నామ నాగేశ్వరరావు భేటీ

**న్యూఢిల్లీ/ఖమ్మంప్రతినిధి, మార్చి 27(విజయం న్యూస్):**



ఎట్టకేలకు ఎంపీ నామ నాగేశ్వరరావు అవిరళ కృషితో ఖమ్మం పత్తి వ్యాపారుల సమస్యలకు పరిష్కారం లభించింది. సోమవారం ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు చెందిన ప్రతినిధి బృందం బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నాయకత్వంలో జీఎస్టీ చైర్మన్ వివేక్ జోహావిని న్యూఢిల్లీలో కలసి, సమస్యలను వివరించి, వినతి పత్రం అందజేసి, నామ చర్చించారు. ఖమ్మం పత్తి వ్యాపారులు అవగాహన లేక 2017 నుంచి 2019 వరకు పాత పద్ధతి అయిన ఆర్సీఎం పద్దతిలో జీఎస్టీ చెల్లించడం జరిగిందని, అయితే కొత్త విధానంలో 2019 నుంచి ముడి పత్తి అమ్మకాలు, కొనుగోళ్లపైన జీఎస్టీ చెల్లించడం జరిగిందని, కానీ ఖమ్మంలోని జీఎస్టీ అధికారులు మొదటి నుంచి అమ్మకాలు, కొనుగోళ్లపైన జీఎస్టీ కట్టలేదని చెప్పి, పాత బకాయిలు కూడా కట్టాలంటూ నోటీసులు ఇవ్వడం జరిగింది. సోమవారం ఎంపీ నామ నాగేశ్వరరావు వ్యాపార ప్రతినిధులతో కలసి జీఎస్టీ చైర్మన్‌తో న్యూఢిల్లీలో సమావేశమై వ్యాపారులు పడుతున్న ఇబ్బందులను చైర్మన్‌కు వివరించారు. పాత విధానంలోనే పత్తి వ్యాపారులు జీఎస్టీ కట్టినా దీనివల్ల ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదని, వారిపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉప సంహరించుకోవాలని నామ జీఎస్టీ చైర్మన్ ను కోరారు. పత్తి వ్యాపారులు కొనుగోళ్లు ఆపితే రైతులు ఎంతో ఇబ్బంది పడతారు కనుక వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని నామ కోరారు. వ్యాపారులు 2019 నుంచి ప్రభుత్వం నిర్దేశించిన విధంగానే కొనుగోళ్లు, అమ్మకాలు చేస్తూ జీఎస్టీ కడుతున్నారని నామ చైర్మన్ కు వివరించారు.కాగా జీఎస్టీ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. జీఎస్టీకి సంబంధించి ఖమ్మంలోని పత్తి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. నామ నాగేశ్వరరావు చేసిన వినతిని గమనంలో ఉంచుకొని సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని జీఎస్టీ చైర్మన్ నామ నాగేశ్వరరావుకు తెలియజేశారు.

# ఆసరా పెన్షన్ల విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలి



**- వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులకు ఆదేశించిన కలెక్టర్**

**ఖమ్మం, మార్చి 27(విజయంన్యూస్):**

వివిధ కారణాల వల్ల లబ్ధిదారులకు చెల్లింపులు లేక ఆగిన ఆసరా పెన్షన్ల విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీఓ లు, తహశీల్దార్లతో ఆసరా పెన్షనుల మంజూరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ కారణాల ఆగిపోయిన ఆసరా పెన్షన్ల విషయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేసి, అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. భర్త ఆసరా పెన్షన్ లబ్ధిదారుడిగా ఉండి మరణిస్తే, భార్యకు అట్టి పెన్షన్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఇట్టి తక్షణ వృద్ధాప్య పెన్షన్లు 810 ఉన్నాయని వెంటనే క్షేత్ర పరిశీలనలు చేసి చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. మరణ ధ్రువీకరణ పత్రం ఆధారంగానే ఆసరా పెన్షన్ల తొలగింపు చేయాలని ఆయన అన్నారు. గత ఒకటిన్నర సంవత్సరం నుండి మరణించిన వారి పెన్షన్లు తొలగింపు జాబితా లోని కేసులన్నీ తిరిగి క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టి, ఎక్కడైనా పొరపాట్లు జరిగివుంటే, వెంటనే దిద్దుబాటు చర్యలు చేయాలన్నారు. జిల్లాలో ఆధార్ మ్యాపింగ్ కాని పెన్షన్లు 628 ఉన్నట్లు, వెంటనే అట్టి వానిని ఇకెవైసి లో అప్ డేట్ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే ఇంట్లో 2 పెన్షన్లు ఉన్న కారణంతో 110 పెన్షన్లు స్టేట్ నుండి తిరస్కరించబడ్డాయని, అట్టి వానిని తనిఖీలు చేసి, ఒకే ఇంట్లో వికలాంగ, వృద్ధాప్య పెన్షన్లుగా ఉంటే అర్హులుగా పరిగణించి రోల్ బ్యాక్ కొరకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పెన్షన్ల విషయంలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. ఉపాధి హామీ పనుల్లో మెటీరియల్ కాంపోనెంట్ కి సంబంధించి చెల్లింపుల జనరేట్ చేయాలన్నారు. గ్రామ పంచాయితీల అభివృద్ధికి మంజూరు అయిన రూ. 10 లక్షల పనుల విషయంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి, వెంటనే సమర్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్డీవో విద్యాచందన, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, డిపిఎం రేవతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ముటేషన్లపై వెంటనే చర్యలు చేపట్టండి

తహశీల్దార్లు పెండింగ్ ముటేషన్లపై వెంటనే చర్యలు చేపట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహసీల్దార్లతో ముటేషన్లు, డొంకల రక్షణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్ ముటేషన్ల విషయంలో చర్యలు వేగవంతం చేయాలన్నారు. సేల్, గిఫ్ట్, సక్సేషన్ తదితర కేటగిరీల వారిగా పెండింగ్ కు కారణాలు సమర్పించాలన్నారు. సేల్, గిఫ్ట్ లలో కోర్ట్ ఆర్డర్, ఇతరత్రా కారణాలు తెలుపాలన్నారు. ప్రతి పెండింగ్ లావాదేవీకి కేటగిరీ వారిగా కారణాలతో నివేదిక సమర్పించాలన్నారు. డొంకల ఆక్రమణల తొలగింపుపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పట్టణీకరణ, అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ఆక్రమణల విషయంలో అలసత్వం వహిస్తే, భవిష్యత్తులో తొలగింపుకు సమస్యలు వస్తాయన్నారు. డొంకల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రస్తుతం సాగునీరు, విద్యుత్ కు ఎటువంటి కొరత లేనందున గతంలో ఖాళీగా ఉన్న భూములన్నీ సాగుభూములుగా మారాయని, డొంకల ఆక్రమణలతో కొందరు రైతులకు పొలాలకు వెళ్ళడానికి ఇబ్బందులు కలుగుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత సమయం ఎంతో కీలకమని, పంటలు ఉన్నచోట కోతలు కాగానే, ఆక్రమణల తొలగింపు చేసి, రోడ్ల ఏర్పాటు చేసి, వాడుకలో తేవాలని కలెక్టర్ అన్నారు. ప్రతి వారం సమీక్ష చేసి ఆక్రమణల తొలగింపుపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, ఆర్డీవోలు, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో మంచిపేరు తెచ్చుకోవాలి

విధులు సమర్థవంతంగా నిర్వర్తిస్తూ మంచిపేరు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో హైకోర్టు ఇంటీరియం ఆదేశాల మేరకు సస్పెన్షన్ లో ఉన్న ఓరుగంటి కృష్ణయ్యకు టెక్నీకల్ అసిస్టెంట్ గా కూసుమంచి లో పోస్టింగ్ ఇస్తూ జారీచేసిన ఉత్తర్వులను అందజేశారు. వివరాల్లోకి వెళితే, ఓరుగంటి కృష్ణయ్య డిఆర్డీఏ లో టెక్నీకల్ అసిస్టెంట్ గా పనిచేస్తూ, వ్యక్తిగత కారణంతో 2014 లో సస్పెండ్ అయినారు. అభ్యర్థి హైకోర్టు కు వెళ్లి సస్పెన్షన్ విషయంలో కేసు వేయగా, హైకోర్టు నుండి అభ్యర్థిని ఉద్యోగంలో కొనసాగించమని ఇంటీరియం ఉత్తర్వులు జారిచేయగా, అట్టి ఉత్తర్వులను అభ్యర్థి సోమవారం గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కు అందజేసి, న్యాయం చేయగలందులకు కోరగా, కలెక్టర్ వెంటనే స్పందించి నియామక ఉత్తర్వులు జారీచేసి గ్రీవెన్స్ లోనే అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్వో శిరీష, డిఆర్డీవో విద్యాచందన అధికారులు తదితరులు ఉన్నారు.

## దళితబంధు యూనిట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

దళిత బంధు యూనిట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో గ్రౌండింగ్ అయిన యూనిట్ల నిర్వహణ, యూనిట్ల రెండో విడత వాయిదా మంజూరు, గ్రౌండింగ్ అయిన యూనిట్ల నిర్వహణకు నైపుణ్య శిక్షణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళిత బంధు పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపట్టిన చింతకాని మండలంలో 3,462 మంది లబ్ధిదారులకు గాను 3,385 మంది లబ్ధిదారులకు యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేసామన్నారు. యూనిట్ల నిర్వహణకు ఆయా శాఖలచే నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. యూనిట్లను స్వయంగా లబ్ధిదారులే నిర్వహించాలని, లీజుకు ఇవ్వడం తదితరాలతో అంతగా లాభం ఉండదని, పథక లక్ష్యం నెరవేరదని ఆయన అన్నారు. గ్రౌండింగ్ అయిన ప్రతి యూనిట్ పై ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. లీజుకు ఇచ్చిన యూనిట్లను స్వాధీనం చేరుకోవాలని, లబ్ధిదారులకు అవగాహన కల్పించి, అవసరమైతే ఇంకనూ శిక్షణ ఇచ్చుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. జేసిబి, అజాక్, హార్వెస్టర్ ల డ్రైవింగ్, నిర్వహణపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేయాలన్నారు. అధికారులు అద్దె వాహనాలు తీసుకునేప్పుడు, దళితబంధు యూనిట్ల క్రింద మంజూరైన వాహనాలకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. వివిధ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కాంట్రాక్టర్లకు దళితబంధు క్రింద మంజూరైన జేసిబి యూనిట్ల జాబితా, వివరాలు ఇచ్చి, చేపట్టే పనుల్లో వినియోగించే విధంగా చూడాలన్నారు. కిరాణా షాపులు బిల్లుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. పేపర్ ప్లేట్, గ్లాసుల యూనిట్లను ప్రోత్సాహించాలన్నారు. మొదటి యూనిట్ సక్రమ నిర్వహణ చేపట్టి, లాభదాయకంగా ఉండి, అభివృద్ధి చెందుతున్న వారికి రెండో యూనిట్ మంజూరు చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు ఇంకనూ గ్రౌండింగ్ కు ఉన్న మిగులు యూనిట్లపై వ్యక్తిగత శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలన్నారు. యూనిట్ల నిర్వహణపై సర్పంచులు, దళిత బంధు కమిటీని బాధ్యులను చేయాలని, దుర్వినియోగం చేసిన గ్రామంలో ఇకముందు యూనిట్ల మంజూరులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్వో శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పొంగులేటి మాటే మా బాట...!

(మొదటిపేజీ తరువాయి..)

ఆధ్వర్యంలో ఉప్పలచెలక గ్రామంలో సోమవారం సాయంత్రం సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని ఆహ్వానించారు. రాబోవు రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో కీలక భూమిక పోషించనున్న పొంగులేటే తమకు సరైన నాయకుడని భావించి ఆయన మాటే తమ బాటగా ఇక నుంచి ఉ ంటుందంటూ పేర్కొంటూ ఆ గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు గుగులోత్ నాగేశ్వరరావు, రాజారాం, శోభన్, వసంత్, మంగ్యానాయక్, బాలాజీ, రాజేందర్ ల సమక్షంలో 400 కుటుంబాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు పొంగులేటి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తన పై ఉన్న నమ్మకంతో తనతో కలిసి పయనించేందుకు వచ్చిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఖచ్చితంగా ప్రతిఒక్క కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కొణిజర్ల మండలం పర్యటనలో భాగంగా పొంగులేటి బొట్ల కుంట, సింగరాయపాలెం, తీగల బంజర, మెకాలకుంట, గుబ్బగుర్తి, అంజనాపరం గ్రామాలను సందర్శించారు. పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట బొర్రా రాజశేఖర్, విజయబాయి, ఎంపీటీసీలు గుండ్ల కోటేశ్వరరావు, ఇంజం విజయ, సర్పంచ్ పరికపల్లి శ్రీను, ఇంజం పిచ్చయ్య, గన్, సురభి వెంకటప్పయ్య, కన్నెగంటి రావు, శ్రీను, నరసింహారావు, బండారు శ్రీను, పగడాల ముత్తయ్య, కొనకంచి మోషే, గడల నరేందర్ నాయుడు, ఇజ్జగాని శివ తదితరులు ఉన్నారు.

# త్వరితగతిన సమస్యలను పరిష్కరించండి

## గ్రీవెన్స్ డే లో అధికారులకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, మార్చి 27(విజయంన్యూస్):**

గ్రీవిన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం "గ్రీవెన్స్ డే" ను పురస్కరించుకుని ఐడిఓసి లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలిస్తూ, ఆయా శాఖాధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండలం బెతుపల్లి-గంగారాం మత్స్య పారిశ్రామిక సహకార సంఘ కమిటీ సభ్యులు తమకు బెతుపల్లి చెరువులో చేపలు పట్టుకొనుటకు అనుమతికై కోరగా, జిల్లా మత్స్య శాఖ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం పేరుపల్లి సూర్యతాండ కు చెందిన సిహెచ్. హచ్చి తాను వికలాంగురాలినని, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామం నుండి జి. వెంకటేశ్వర్లు తాను సర్వే నెం. 64 లో 2 ఎకరాల భూమికి సంబంధించి ధరణి మిస్సింగ్ సర్వే నెంబర్ కొరకు



అప్లై చెందిన దరఖాస్తు తొలగింపుకు దరఖాస్తు చేయగా, ధరణి కోఆర్డినేటర్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా గ్రామం నుండి కాసిమల్ల జ్యోతి, తనకు రేషన్, ఆరోగ్యశ్రీ కార్డులు లేవని, తన బాబుకు గుండెలో రంధ్రాలు ఉన్నట్లు, చికిత్స భరించే స్థోమత లేదని ధ్రువీకరణ కు కోరగా, జిల్లా రెవిన్యూ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక రోటరీ నగర్ నుండి అమృతం సూర్యకాంతమ్మ తమకు మంజూరయిన స్వాతంత్ర్య సమరయోధుల కోటా భూమిని ఇప్పించగల ందులకు కోరగా, తహసీల్దార్ రఘునాథపాలెం ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కొణిజేర్ల నుండి ఎస్. ఉమాదేవి, తనకు వివాహం అయి 12 సంవత్సరాలు అయినాయని, రేషన్ కార్డులో పేరు చేర్చుటకు కోరగా, జిల్లా పౌరసరఫరాల అధికారిని తగుచర్యకై ఆయన ఆదేశించారు. మధిర మండలం మాటూరుపేట గ్రామం నుండి ఆర్. దాసు, తనకు చెందిన సర్వే నెం. 705/అ లో 0.30 కుంటల భూమి పాస్ బుక్ డాటా సవరింపుకు దరఖాస్తు చేయగా, తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కొణిజేర్ల మండలం ఎల్లన్ననగర్ గ్రామవాసులు పోడు భూముల సర్వే గురించి దరఖాస్తు చేయగా, జిల్లా అటవీ శాఖ అధికారికి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలం రొంపిమళ్ల జాలిముడి ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులు జాలిముడి ప్రాజెక్ట్ కాల్వలో పిచ్చి చెట్లు, పొదలు తొలగించి శుభ్రం చేయించుటకు దరఖాస్తు చేయగా, జిల్లా నీటిపారుదల శాఖ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా పట్టణ 20వ వార్డ్ కౌన్సిలర్ గుగులోతు లక్ష్మీబాయి, 8వ వార్డ్ కౌన్సిలర్ కన్నెగంటి సునీత లు తమ వార్డుల్లో డ్రైన్లు, సిసి రోడ్లు, వైకుంఠ దామాల కొరకు నిధుల మంజూరుకు కోరగా, పీఆర్ ఇఇ ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక మామిళ్లగూడెం నుండి బి. శ్రీదేవి తనకు ఉద్యోగం ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా సంక్షేమ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యకళాశాల ఏర్పాటు పనులను పరిశీలించిన కలెక్టర్



త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించిన కలెక్టర్

**ఖమ్మంప్రతినిధి,మార్చి 27(విజయంన్యూస్):**

వైద్య కళాశాల ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సోమవారం తనిఖీ చేశారు. కళాశాల కొరకు కేటాయించిన పాత కలెక్టరేట్, రహదారులు మరియు భవనాల శాఖ కార్యాలయం, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ, జిల్లా పౌర సరఫరాల శాఖ, ఇవిఎం గోడౌన్లలో వైద్య కళాశాల విభాగాల ఏర్పాటుకు చేస్తున్న మార్పులను కలెక్టర్ పరిశీలించారు. పనులు సమాంతరంగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం వైద్య కళాశాలకు ఎన్ఎంసి నుండి క్లియరెన్స్ వస్తుందని ఆయన తెలిపారు. 500 పడకలతో వైద్యసేవలకు సంబంధించిన అన్ని మౌళిక సదుపాయాలు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉన్నట్లు, భవనాలను కళాశాల ఏర్పాటుకు అనుగుణంగా సవరణలు జరుగుతున్నట్లు ఆయన అన్నారు. త్వరితగతిన పనుల పూర్తికి చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం జిల్లాలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్య సేవలపై కలెక్టర్ వైద్యాధికారులతో పమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా విభాగాలలో నిర్దేశించిన లక్ష్యాలకనుగుణంగా తమ పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. విభాగాల వారిగా సాధించిన ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ చేయాలని తెలిపారు. కంటి విభాగంలో గత మాసంలో 80 మేజర్ శస్త్ర చికిత్సలు చేశారని, నెలకు కనీసం 300 శస్త్ర చికిత్సలు చేయాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో రెఫర్ చేసిన కాటరాక్ట్ చికిత్సలు షెడ్యూల్ చేసుకొని వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. జనరల్ వైద్య విభాగంలో 42 మేజర్ శస్త్ర చికిత్సలు చేశారని, వచ్చే మాసంలో 200 శస్త్ర చికిత్సలు చేయాలని ఆయన తెలిపారు. ఆర్థో విభాగంలో 43 మేజర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగిందని ప్రయివేటు ఆసుపత్రుల్లో రెట్టింపు శాతం సర్జరీలు అవుతున్నాయని, ఎక్విప్మెంట్, వైద్యులు ఉన్నప్పటికి లక్ష్యాలను చేరుకోలేకపోవడం సరికాదన్నారు. ఏప్రిల్ మాసంలో నిర్దేశించిన లక్షాలను మించి జనరల్ సర్జరీ, ఆర్థో పేడ్,అప్తమాలజీ కార్డియాక్, సాధారణ ప్రసవాలు మెరుగుపర్చుకోవాలన్నారు. పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టి, డాక్టర్లు, వసతులు కల్పించినట్లు, అందుకనుగుణంగా సేవలు కూడా ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదవారు వస్తారని, వారికి మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని ఆయన అన్నారు. కలెక్టర్ వెంట అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ రాధికా గుప్త, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు, ప్రొఫెసర్లు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి డా.బి. మాలతి, ఆర్ఎంఒ శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఉమామహేశ్వరరావు, అర్బన్ తహశీల్దారు శ్కైలజ, హెచ్ఓడీలు, వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.

# గర్భిణీ స్త్రీలకు చిరుధాన్యాలపై అవగాహన

**తిరుమలాయపాలెం, మార్చి 27 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండల పరిధిలో హస్నాబాద్ ప్రాథమిక పాఠశాల లో గర్భిణీ శ్రీలకు చిరుదాన్యాలపై సోమవారం గ్రామ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పర్వీన అవగాహన సదస్సు కల్పించి, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పర్వీన్ మాట్లాడుతూ చిరుదాన్యలు తినడం వల్ల బలంగా ఉంటాం, అలా చిరుదాన్యాలు తినడం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలి అన్నారు. పోషన్ పక్వాడ కార్యక్రమం 20 మార్చ్ 2023 నుండి 2023 ఏప్రిల్ 3 వరకు నిర్వహించడం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం జరిగినది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాధక పాఠశాల హాసనాబాద్ ప్రధానోపాధ్యాయులు సూక్యా ,అంగన్వాడీ టీచర్ సునీత,ఉపేంద్ర, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# రిపోర్టర్‌ను పరామర్శించిన పలు పార్టీల నాయకులు

**తిరుమలాయపాలెం, మార్చి 27 (విజయం న్యూస్)**


తిరుమలాయపాలెం మండలంలోని సూర్య పత్రిక విలేకరి ప్రవీణ్ కుమార్ కి గత కొన్ని రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడం వలన తలకి ఆపరేషన్ చేసారు వీరిని ఈ రోజు పిండిప్రోలు గ్రామంలో వారి ఇంటి వద్దకు వెళ్ళి, వివిధ పార్టీ లకు చెందిన నాయకులు పరామర్శించి, ఆరోగ్య బాగోగులు అడిగి తెలుసుకున్నారు ,వీరు త్వరగా కోలుకొవాలని, కుటుంబం సంతోషంగా ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. పత్రిక రంగంలో ఉంటూ ప్రజల సమస్యల పై పత్రికలో వ్రాయాలని కొరినారు. కార్యక్రమంలో గుగ్గిళ్ల అంబేడ్కర్, ఎంపీటీసీ, చేకూరి చైతన్య తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపొంగు వెంకటేశ్వర్లు, పాలేరు టీజేయు నాయకులు పప్పుల శ్రీను, బీఎస్పీ పార్టీ నాయకులు కొమ్ము పూలే, చేకూరి సత్యనారాయణ, గుగ్గీళ్ల అశోక్,(యేసు), తదితరులు పాల్గొన్నారు.



# అధ్యక్ష కార్యదర్శులకు తిరుమల లడ్డు ప్రసాదాన్ని అందించిన బిసి సెల్ అధ్యక్షుడు

**కారేపల్లి మార్చి27 (విజయం న్యూస్):**

తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంను బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శి పెద్దబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్ లకు అందించారు. సోమవారం బిఆర్ఎస్ కార్యాలయంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు వారికి ప్రసాదాన్ని అందించారు.



# బాధిత కుటుంబాలకు విజయబాయి ఆర్థిక సహాయం

**ఏన్కూరు, మార్చి 27 (విజయం న్యూస్)**

మండలంలోని లచ్చగూడెం, శ్రీరామగిరి, ఆరికాయలపాడు తదితర గ్రామాల్లో సోమవారం పొంగులేటి శ్రీనన్న వర్గం వైరా నియోజకవర్గ అభ్యర్థి విజయభాయి విస్తృతంగా పర్యటించారు. పలు బాదిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ ప్రహ్లాద రావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమల్ల శివకుమార్, ముక్తి వెంకటేశ్వరరావు, ఆది భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిరుధాన్యాలపై అవగాహన



**కారేపల్లి మార్చి27 (విజయం న్యూస్):** పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా కారేపల్లి మండల పరిధిలోని వెంకటియ్య తండా గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు పిల్లల తల్లులకు చిరుధాన్యాలపై స్థానిక సర్పంచ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యుపిఎస్ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు, అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల తల్లులకు, గర్భిణీలకు చిరుధాన్యాలు వాడకం, పెరటి తోటల పెంపకం గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా హ్యాండ్ వాష్ పై అవగాహన కల్పించి,పోషణ పక్వాడ ప్రతిజ్ఞ ను విద్యార్థులతో చేయించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బానోత్ భుల్లి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ.. 2023 వ సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరం గా పరిగణించడం జరిగిందని, చిరుధాన్యాల వాడకం వల్ల మనిషికి కావలసిన పోషకాలను అందుతాయని చిరుధాన్యాలలో క్యాల్షియం ఐరన్ పుష్కలంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా ఆకుకూరల్లో కూడా క్యాల్షియం ఐరన్ పుష్కలంగా ఉంటుందని, ప్రతిరోజు భోజనంలో చిరుధాన్యాలు , ఆకుకూర లు, పండ్లు ఉండేలాగా చూసుకోవాలని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో పిల్లలను హెచ్ బి వైద్య పరీక్షలు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సరోజినీ, సరిత, ఏఎన్ఎంలు రాధా, విజయ, అంగన్వాడి టీచర్లు జర్పుల శాంతి, అన్నమ్మ, సరస్వతి, కుమారి, సుజాత, ఆశా కార్యకర్త రాధా, పిల్లల తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వండి సిడిపిఓ సీతారాములు

**అశ్వాపురం మార్చి 27(విజయం న్యూస్)** అశ్వాపురం మండల కేంద్రంలోని మిట్టగూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సోమవారం చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు చిరుధాన్యాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బూర్గంపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సీతారాములు కోరారు పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మిట్టగూడెం, కళ్యాణపురం గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక పోషక విలువలు కలిగిన ఆహారం చిరుధాన్యాలు అన్నారు చిరుధాన్యాలతో రకరకాల వంటకాలు తయారు చేసుకోవచ్చన్నారు వండిన ఆహార పదార్థాలతో పోల్చుకుంటే చిరుధాన్యాలలో మనిషికి కావాల్సిన పోషకాలు సమకూర్తాయని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సీతారాములు, అంగన్వాడి సూపర్వైజర్ సక్కుబాయి, మిట్ట గూడెం సర్పంచ్ పరిష్క రాజమ్మ, ఉప సర్పంచ్ లక్ష్మణ్, వార్డు నెంబర్ గీత, అంగన్వాడీ టీచర్స్ నాగమణి ,వేణి, సునీత ,బేబీ ,చుక్కమ్మ, కోటేశ్వరి, ప్రైమరీ స్కూల్ టీచర్ శేఖర్, గర్భిణీ బాలింతలు ,పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.





# టిఎస్ చైర్మన్ జగన్‌ను కలసిన మండల యూత్ అధ్యక్షుడు రఘు

**కారేపల్లి మార్చి 27 (విజయం న్యూస్):** తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పాటి జగన్మోహన్ రావును కలిసిన మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు. హైదరాబాద్ లోని తన కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**అశ్వాపురం మార్చి 27 (విజయం న్యూస్)** ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని తుమ్మలచెరువు గ్రామ పంచాయతీ భీమవరం గ్రామానికి చెందిన సపన సమ్మక్క కు రూ 15,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, తుమ్మల చెరువు సర్పంచ్ బండ్ల సంధ్యారాణి, మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ నయీమ్, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి గడకారి రామకృష్ణ, తుమ్మచెరువు గ్రామ శాఖ అధ్యక్షులు వంక పంతులు, అశ్వాపురం గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి కిరణ్, ఎండి జావీద్, కరకపల్లి దేవిద్ తదితరులు పాల్గొన్నారు.



# స్వతంత్రం తెచ్చిన గాంధీ కుటుంబంపై కక్ష సాధింపు చర్యలు తగదు

**ఖమ్మం మార్చి27( విజయం న్యూస్)** ఏఐసిసి, టిపిసిసి పిలుపుమేరకు ఖమ్మం సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ భవన్ సోమవారం ఏఐసీసీ మాజీ అధ్యక్షులు ఎంపీ రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వ రద్దు పై వారికి మద్దతుగా సంకల్ప సత్య దీక్ష శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ స్వతంత్రం తెచ్చిన గాంధీ కుటుంబంపై కక్ష సాధింపు చర్యలు తగదని అన్నారు. దేశ ప్రజల కోసం ప్రాణాలు వదిలినకుటుంబం పట్ల,ఈ బిజెపి ప్రభుత్వంప్రజా క్షేత్రంలోపోరాడకుండా, కోర్టులను, జడ్జిలనుఅధికారాలను ఉపయోగించి, రెండు సంవత్సరాలజైలు శిక్ష పడేవిధంగా చేసి ఈ దేశంలో వారి కుటుంబమును అప్రతిష్ట పాలు చేయదానికి ప్రయత్నం చేస్తుంది దీన్ని పెద్ద ఎత్తున కార్యకర్తలు ఎదుర్కొనాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ కుటుంబానికి ప్రతి కార్యకర్త అండగా ఉండి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీనీ చేయాలని పేర్కొన్నారు. అనంతరం డిసిసి అధ్యక్షులు పువాల దుర్గ ప్రసాద్ గారికి శ్రీరామ్ రెడ్డి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.ఈ దీక్షా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగింజల నరసింహారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ ఎంపిటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య సొసైటీ డైరెక్టర్, గుజ్జర్లపూడి రాంబాబు, మండల బీసీ సెల్ ఎసి సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, కవిరాజు జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు ఇల్లందు యోజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, ఎరుకల రమేష్అంబడిపూడి శ్రీను, భూక్య శ్రీరామ్ జక్కంపూడి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోతు బావుసింగ్, ఆ లోతు శివ మాలోతు ప్రేమ్ కుమార్, లావుడియా వినోద్తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

## బిఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి -ఎమ్మెల్యే

**ఏన్కూరు, మార్చి 27 (విజయం న్యూస్)** బిఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల పనిచేయాలని వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం ఏన్కూరులో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోరుకునే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి తెలంగాణలో మరోసారి ప్రభుత్వానికి పట్టం కట్టాలన్నారు. అతి తక్కువ కాలంలో ఎక్కువ అభివృద్ధి జరిగిందంటే అది ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వల్లనే జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి భారీ స్థాయిలో కార్యకర్తలు అభిమానులు తరలిరావడం చూస్తేనే అర్థమవుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచులు ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

